## మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే..

**బీసీల రిజర్వేషన్లపై డాక్టర్ పరికిపండ్ల అశోక్**

కురవి, జూన్ 12: రిజర్వేషన్లు బీసీలకు సగం వాటా దక్కాల్సిందేనని జన అధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మధ్యప్రదేశ్ సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి రచించిన 'ఓబీసీ రైసింగ్' ఇంగ్లిష్ 'బీసీల పోరు బాట' అనే తెలుగు పుస్తకాలను కురవి వీరభద్రస్వామి ఆలయంలో జిల్లా రచయితలు, మానుకోట రచయితల సంఘం సహకారంతో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు రాష్ట్రాల్లో ఆరేళ్లపాటు పరిశోధన చేసి ఈ దేశంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలను ఓబీసీల పోరుబాట పుస్తకంలో సవివరంగా వివరించారని తెలిపారు. ఈ పుస్తకాన్ని తొమ్మిది విభాగాలుగా విభజించినట్లు పేర్కొన్నారు. ప్రముఖ రచయితలు తాళ్లపల్లి యాకమ్మ, గుర్రపు సత్యనారాయణ, బీ వీరయ్య, దొంగల వెంకటరెడ్డి, వెంపటి విజయరాజ్, పింగళి శ్రీనివాసులు, కోట జనార్ధన్, రేణిగుంట్ల శ్రీదేవి, మాచర్ల రమేశ్ పాల్గొన్నారు.


వీరన్న సన్నిధిలో పుస్తకాలు ఆవిష్కరిస్తున్న రచయితలు

## వృద్ధ దంపతులకు ఇల్లు కట్టించిన దాత

డోర్నకల్/కురవి, జూన్ 12: గాలిదుమారానికి ఓ వృద్ధ దంపతుల గూడు చెదిరిపోగా, వారికి ఇచ్చి హామీ మేరకు ఓ దాత ఇల్లు కట్టించి ఇచ్చాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని హూన్యతండాకు చెందిన భూక్యా దేవ దంపతుల ఇల్లు మే నెలలో గాలి దుమారానికి పూర్తిగా ధ్వంసమైంది. కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ పరిశీలించి ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చాడు. రూ.1.5లక్షల వ్యయంతో ఇంటిని నిర్మింపజేసి, గురువారం డాక్టర్ వివేక్ బర్త్ డే సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో గృహప్రవేశం చేయించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతోనే పేదలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. భూక్యా శ్రీకాంత్‌నాయక్, డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతికుమార్, భూక్యా శ్రీకాంత్, కేలోత్ సాయికుమార్, గుగులోత్ సూర్యప్రకాశ్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు భీమానాయక్ పాల్గొన్నారు. కాగా, కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ తన బర్త్ డే సందర్భంగా కురవిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.


మాట్లాడుతున్న కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ వివేక్

## పొలాలకు వెళ్లేందుకు రోడ్లు నిర్మించాలి

**సీపీఐ ఆధ్వర్యంలో బలపాల చెరువు ఆయకట్టు రైతుల ధర్నా**

కురవి, జూన్ 12: మండలంలోని బలపాల గ్రామ చెరువు కింద రెండు చర్లగడ్డ, ఎర్రగుట్ట తండాకు రోడ్లు నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు. సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆయకట్టు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పొలాలకు వెళ్లేందుకు రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ హామీ ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సీపీఐ గ్రామ కార్యదర్శి రామగాని రవి, వివిధ పార్టీల నాయకులు కన్నోజు వెంకటనారాయణ, బత్తుల వెంకటేశ్వర్లు, వేపాకుల పాపయ్య, షేక్ రాజమహ్మద్, నారపాటి సైదులు, సంతు తిరపయ్య, నెల్లూరు వెంకటేశ్వర్లు, కుక్కల వెంకన్న, నల్లబోతు దశరథ, దేవులపల్లి బిక్షమయ్య, బుర్ర లింగయ్య, తిరుపతయ్య, నవీన్, అల్లాడి నాగేశ్వరరావు, వీరన్న, ఆకునూరి నగేష్, ఉపేందర్, మేళ్లచెరువు దేవులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు, రైతులు

## 'గిరిజనేతరులకు మంజూరు చేయొద్దు'

కొత్తగూడ, జూన్ 12 : ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయొద్దని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి అన్నారు. ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియాలో అన్ని రకాల హక్కులు కలిగి ఉన్న ఆదివాసీలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన ఆదివాసీలకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు, మండల అధ్యక్షుడు ఈక విజయ్‌కుమార్, సిద్దబోయిన లక్ష్మీనారాయణ, కల్తి నరేష్, భూపతి రమేశ్, బంగారు పాణి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆగబోయిన రవి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**పాత ఫర్నీచర్ కావలెను**
★స్కూల్‌కు సంబంధించిన పాత ఫర్నీచర్ కావలెను. వెంటనే సంప్ర: శ్రీ భువనేశ్వరీ అప్పర్ ప్రైమరీ స్కూల్, సెల్: 8465877022.
NTW-337020

**WANTED**
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED HOSPITAL STAFF**
jobs Apply Now!
★PHARMACY BOYS (Experienced)
★LAB TECHNICIANS (Experienced)
★COMPUTER OPERATORS & SUPERVISORS
Guardian Hospital, Mulugu 'X' Road, WGL. 12 to 2 PM.
NTW-522

**LOSS OF PASSPORT**
★I, MOHAMMED MANZOOR SHAREEF S/o. MOHAMMED HUSSAIN SHAREEF R/o H.No. 2-6-1109, Near Masjide Shariefain, KLN Reddy Colony, Subedari, Hanamkonda Town & Dist-506001. I Lost my Original Passport bearing No. H0384920 issued at Hyderabad. While travelling by bike to Xerox Center, Subedari. If anybody found Please inform to me cell: 9849202825.
NTW-6706

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# తూనికల్లేవ్.. కొలతలుండవ్

- తూతూ మంత్రంగా విధులు
- ఇదీ జిల్లాలోని తూనికలు, కొలతల శాఖ అధికారుల తీరు




మహబూబాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని తూనికలు, కొలతల శాఖ అధికారులు తూతూ మంత్రంగా విధులు నిర్వర్తిస్తున్నారు. వ్యాపార వాణిజ్య సముదాయాల్లో క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలన్నీ ఈ శాఖ పర్యవేక్షించాల్సి ఉంది. అంతేకాకుండా అన్నీ సవ్యంగా ఉన్నాయా? లేవా? అని సరిచూడాల్సి ఉంటుంది. పెట్రోల్ బంక్‌లు, రైస్ మిల్లులు, దుకాణాల్లోని వేయింగ్ మిషన్లు సరిగా ఉన్నాయా? లేదా? అని నిర్ధారించాల్సి ఉంటుంది. అధిక ధరలకు వస్తువులు విక్రయించినా చూడాల్సిన బాధ్యత వీరిదే. కానీ వారు ఇవేవి పట్టించుకోవడం లేదు. కాగా, పెట్రోల్ బంకుల్లో మోసాలపై నిత్యం వాహనదారులు ఆందోళనలు చేసినా పట్టింపు లేకుండా వ్యవహరిస్తూ యాజమాన్యాలకు క్లీన్ చీట్ ఇచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఈ శాఖకు ఇన్‌చార్జి అధికారి కొనసాగుతుండగా ఆయన చుట్టపుచూపుగా వచ్చి వెళ్తున్నారు. ఈ ఏడాది చాలామంది రైతులు క్వింటాల్ ధాన్యానికి 4 నుంచి 5 కిలోల తరుగు తీస్తున్నా ఈ అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. జిల్లాలో హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్లలో ధరలను పర్యవేక్షించాల్సి ఉండగా వాటినీ పట్టించుకోవడం లేదు.

**రెండేళ్లుగా ఇన్‌చార్జి అధికారి..**

జిల్లాలో తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షించాల్సిన అన్ని పనులకు జిల్లా అధికారి ఉండేవారు. రెండేళ్ల నుంచి ఖమ్మం జిల్లా అధికారి విజయ్‌కుమార్ ఇక్కడ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. వారానికి ఒకసారి ఆయన ఇలా వచ్చి అలా వెళ్తున్నారు. ఎక్కడా పర్యవేక్షించిన దాఖలాలు లేవు. జిల్లాలో అనేకమంది నిత్యవసరాలు ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమ్ముతున్నా అటువైపు చూసిన నాథుడే కరువయ్యాడు. దీంతో జిల్లాలో తూనికలు లేవు.. కొలతలు ఉండవు.. అన్న చందనంగా పరిస్థితి మారింది. ఇప్పటికైనా జిల్లాకు పూర్తి అధికారిని నియమించి, తనిఖీలు చేపట్టేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలలకు రక్షణ కల్పించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి అన్నారు. గురువారం పట్టణంలో జిల్లా కోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నుంచి నెహ్రూసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ బడుల్లో చేర్పించాలని, షాపులు, కంపెనీల్లో పిల్లలతో పని చేయించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. బాలల అక్రమ రవాణాను అరికట్టి, వారికి రక్షణగా నిలవాలన్నారు. జిల్లా కోర్టు న్యాయవాదులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, బాలరక్ష భవన్ అధికారులు పాల్గొన్నారు.


ర్యాలీలో జిల్లా కోర్టు న్యాయవాదులు

## బాలలను పనుల్లో పెట్టుకుంటే ఆరు నెలల జైలు

**తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి డీ ధీరజ్‌కుమార్**

నెల్లికుదురు, జూన్ 12: పద్దెనిమిదేళ్ల లోపు బాలలను పనుల్లో పెట్టుకుంటే ఆరు నెలలు జైలుశిక్ష, రూ.20వేల నుంచి రూ.50వేల వరకు జరిమానా ఉంటుందని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి డీ ధీరజ్‌కుమార్ అన్నారు. తొర్రూరు తాలూక న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చదువుకునే వయసులో బాల, బాలికలతో పనులు చేయిస్తే వారి బంగారు భవిష్యత్ పాడైపోతుందని తెలిపారు. ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని పిల్లలతో ఇటుక బట్టీల్లోకాని, హోటళ్లలోకాని, షాపుల్లోకానీ పనులు చేయిస్తే వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జీ.రామకృష్ణ, నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేశ్‌బాబు, అడ్వకేట్స్ నాగరాజు, పీ శ్రీధర్ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధీరజ్‌కుమార్

## భారీగా నల్లబెల్లం, పటిక పట్టివేత

**పలువురిపై కేసు నమోదు**

తొర్రూరు/ కేసముద్రం/ దంతాలపల్లి, జూన్ 12: జిల్లాలో గుడుంబా తయారీకి వాడే నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. తొర్రూరు మండలం నాంచారి మడూరు స్టేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కారు కనిపించిందని, ఆపి తనిఖీ చేయగా 16 బ్యాగుల నల్లబెల్లం, 30బ్యాగుల పటికను పట్టుకున్నారు. వరంగల్ నుంచి దంతాలపల్లి మండలానికి తరలిస్తున్నట్లు విచారణ తేలిందని పేర్కొన్నారు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను వరంగల్‌కు చెందిన నగేష్‌గా గుర్తించామని, అతడి కోసం గాలించనున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు. కేసముద్రం మండలం తవుర్యతండా శ్మశానవాటిక సమీపంలో తనిఖీ నిర్వహించగా పది క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కిలోల పటిక లభ్యమైనట్లు ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు. ఈ ఘటనలో మాలోత్ అశోక్, వాంకుడోత్ గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దంతాలపల్లి మండలం ఆగపేట నుంచి నిదానపురం గ్రామానికి ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న 4.50 క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజీల పటిక పట్టుకొని ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. బెల్లం తరలిస్తున్న లింగయ్య, ప్రభాకర్, జలందర్, ఉదయ్‌పై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై తెలిపారు.



నల్లబెల్లం, పటిక తరలిస్తున్న కారు

## యూరియా వాడకాన్ని తగ్గించాలి

నెల్లికుదురు/బయ్యారం, జూన్ 12: పంటల సాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలని, తద్వారా ఖర్చు తగ్గడంతోపాటు నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) ఏ.శ్రీనివాస్ రైతులకు సూచించారు. గురువారం నెల్లికుదురు రైతు వేదికలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ పంట మార్పిడితో ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని, రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు డీలర్ల నుంచి తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. విత్తనాలు నకిలీవైతే ఆ రశీదుతో డీలర్‌పై కేసు నమోదు చేయించి, నష్టపరిహారం పొందవచ్చని సూచించారు. మాల్యాల కేవీకే శాస్త్రవేత్తలు పంటల సాగులో తీసుకోవాల్సి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం తదితరాలపై రైతులకు అవగాహన కల్పించారు. మల్యాల కేవీకే శాస్త్రవేత్తలు కిషోర్‌కుమార్, రాంబాబు, ఏవో ఎస్‌కే యాస్మిన్, ఏఈవోలు ఆర్.చందన, ఏ.ప్రతిభ, వీ.ప్రవీణ్, ఈ.రవి పాల్గొన్నారు. కాగా, నెల్లికుదురు మండల కేంద్రంతోపాటు బయ్యారం మండలం కొత్తపేటలోని మదీనా ట్రేడర్స్ ఎరువులు, విత్తనాల షాపులో ఎరువులు, విత్తన, పెస్టిసైడ్స్ షాపుల్లో తనిఖీలు చేశారు. ఏడీఏ శ్రీనివాస్, నెల్లికుదురు ఏవో యాస్మిన్, కొత్తపేటలో విజిలెన్స్ సీఐ హనుమాన్ గురువారం తనిఖీ చేపట్టారు. రికార్డులను తనిఖీ చేశారు. ఏవో రాంజీనాయక్ ఉన్నారు.


బయ్యారం: రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

## దుబ్బ తండాలో ఇంట్లో చోరీ

**తులం బంగారం, 60 తులాల వెండి అపహరణ**

తొర్రూరు, జూన్ 12: మండలంలోని దుబ్బతండాలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. తొర్రూరు ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ధరావత్ రవి కుటుంబంతో కలిసి నాలుగు రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్లారు. ఇదే అదనుగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి నగలు అపహరించారు. దొంగలు తులం బంగారం, 60 తులాల వెండి అపహరించినట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.75వేలు ఉంటుందని అంచనా వేశారు. ఘటనా స్థలానికి క్లూస్ టీమ్ చేరుకొని ఆధారాలు సేకరించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వృద్ధుడిపై గొడ్డలితో దాడి

కురవి, జూన్ 12: వృద్ధుడిపై సైకో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన మండలంలోని సూదనపల్లిలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో సాయంత్రం తెలుగు భాషరాని (వేరే భాషలో మాట్లాడుతున్న) వ్యక్తి గొడ్డలితో సైకోలా హల్ చల్ చేశాడు. వృద్ధుడు వల్లపు రాములు రోడ్డుపై నడిచి వెళ్తుండగా గొడ్డలితో చేశాడు. తీవ్ర గాయాలైన వృద్ధుడిని ఏరియా ఆస్పత్రికి తరలించారు. సైకోను పట్టుకుని గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. సీరోలు పోలీసులకు సమాచారం అందించారు.

# పాఠశాలలు పునఃప్రారంభం

- విద్యార్థులకు స్వాగతం పలికిన టీచర్లు
- పలుచోట్ల పాఠ్య, నోట్‌బుక్స్, యూనిఫాం పంపిణీ

వేసవి సెలవులు ముగియడంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఎండ తీవ్రతతో పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించగా గురువారం మళ్లీ తెరుచుకున్నాయి. మామిడి తోరణాలు, పూల దండలు, బెలూన్లతో పాఠశాలలను అలంకరించగా, తొలిరోజు వచ్చిన విద్యార్థులకు పూలు అందించి టీచర్లు స్వాగతం పలికారు. కొన్నిచోట్ల విద్యార్థులకు స్వీట్లు పంచగా, ఎంఈవోలు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ సెకండరీ పాఠశాల, మహబూబాబాద్ మండలం బ్రాహ్మణపల్లి లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాల, కురవి జడ్పీ హైస్కూల్‌లో డీఈవో ఏ.రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు.

– నమస్తే నెట్‌వర్క్, జూన్ 12


కురవి: విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఎంఈఓ ఇస్లావత్ లచ్చిరాంనాయక్



పెద్దవంగర: విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంఈవో శ్రీనివాస్


దంతాలపల్లి: ఎంపీపీఎస్‌లోకి ఉపాధ్యాయులతో కలిసి వస్తున్న విద్యార్థులు


చిన్నగూడూరు: ప్రీ స్కూల్ పిల్లలకు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న సీడీపీవో ఎల్లమ్మ


నర్సింహులపేట: మూడుతండాలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు


డోర్నకల్: మల్లాయకుంట తండా పాఠశాలల్లో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు


డోర్నకల్: తోడేళ్లగూడెంలో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈవో అంగోత్ లక్ష్మా

# ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కారం

దంతాలపల్లి/మరిపెడ, జూన్ 12: గత విద్యాసంవత్సరం పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధికారులు గురువారం సన్మానించారు. దంతాలపల్లి జడ్పీ హైస్కూల్‌లో తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వివేక్‌రామ్ శాలువాలు కప్పి సత్కరించారు. దంతాలపల్లి హెచ్‌ఎం వేణుమాధవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ చాటిన మరిపెడ మండలం వీరారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శ్రీకాంత్, నవీన్, సంధ్యలకు ఉపాధ్యాయురాలు పీ జానకి సొంత డబ్బులు రూ.4వేలు ప్రోత్సాహకంగా అందజేశారు. హెచ్‌ఎం లక్ష్మీ నిర్మల, ఉపాద్యాయులు మధు, ఎం రవి, వీ వెంకట్, అనిల్‌కుమార్, వెంకట్, సీఆర్పీ రవీందర్ పాల్గొన్నారు.


కురవి : విద్యార్థినులను సన్మానం చేసిన ఎస్‌కే జానీ

**23 మంది విద్యార్థులకు సత్కారం**

కురవి : మండలంలోని నేరడ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 43 మంది విద్యార్థినులకు 23 మంది 500 మార్కులకు పైగా సాధించగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఎస్‌కే జానీ గురువారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ, పాఠశాల స్పెషల్ అధికారి సరస్వతి, సొసైటీ డైరెక్టర్ ఆర్.వెంకటాచలం పాల్గొన్నారు.


మరిపెడ: నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

## పశువుల కొట్టంలా ప్రభుత్వ పాఠశాల

డోర్నకల్, జూన్ 12: మండలంలోని మల్లాయకుంట తండా ఎంపీపీఎస్ పశువుల కొట్టంలా మారింది. ప్రహరీ లేకపోవడంతో పశువులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి. చెట్టు నీడలో ఉంటూ మూత్రం పోయడం, పేడ వేయడం, నిద్రిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోంది. అధికార యంత్రాంగం స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని తండావాసులు కోరుతున్నారు.


మల్లాయకుంట తండా ఎంపీపీఎస్‌లో పశువులు

## విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం పట్టణంలో సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చేయాలన్నారు. ప్రభుత్వం పెంచిన బస్‌పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి, నల్లు సుధాకర్‌రెడ్డి, అజయ్ సారథి, కే. శ్రీనివాస్, పురుగు కుమార్, నవీన్ వెంకన్న పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ఫిల్టర్ల బహూకరణ

నర్సింహులపేట, జూన్ 12: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు రెండు వాటర్ ఫిల్టర్లను గురువారం బహూకరించారు. పాఠశాలలో 1997–98లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు రూ.20వేల విలువైన రెండు వాటర్ ఫిల్టర్లను అందజేశారు. దీంతో పూర్వ విద్యార్థులను అభినందిస్తూ ఎంపీవో రామ్మోహన్‌రావు సన్మానించారు.

## బాధిత కుటుంబానికి రెడ్యా పరామర్శ

గార్ల, జూన్ 12: మండలంలోని సీతంపేటకు చెందిన బాదావత్ రాజునాయక్(50) ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ పరామర్శించారు. గ్రామంలో గురువారం దశదిన కర్మకు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ బానోత్ పాండునాయక్, నందనాయక్, మోహన్, కోటేశ్ పాల్గొన్నారు.

## సునీల్‌కుమార్‌రెడ్డి బర్త్ డే వేడుకలు

పెద్దవంగర, జూన్ 12: బీఆర్ఎస్ నేత, ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ కుమార్ రెడ్డి బర్త్ డే వేడుకలు గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సంజయ్, నేతలు సుధీర్‌కుమార్, వెంకన్న, అనుదీప్, భిక్షపతి, అనిల్, సతీష్, దేవేందర్, రాజు, యాకన్న, సంజీవ, బొడియనాయక్, మల్లయ్య, జానీ పాల్గొన్నారు.


బర్త్ డే వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

దంతాలపల్లి, జూన్ 12: మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ నాగరాజు గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ హాస్టల్, ఆశ్రమ పాఠశాలలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు పలు సీట్లు ఖాళీ ఉన్నట్లు పేర్కొన్నారు. ఎస్టీలకు 70, బీసీలకు 5, ఎస్సీలకు 5, ఓబీసీలకు 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నిరుపేదల స్థలాలకు రక్షణ కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : పట్టణంలోని నిరుపేదల ఇంటి స్థలాలకు రక్షణ కల్పించాలని ముస్లిం సంఘాల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ శివారు ఫాతిమా స్కూల్ వెనుక 15ఏళ్ల క్రితం నిరుపేదలకు 80 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని పంపిణీ చేశారని, శనిగపురం గ్రామానికి చెందిన కొందరు ముఠాగా ఏర్పడి వాటిని ఆక్రమిస్తున్నారని, నిరుపేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించాలని, పోలీసులతోసహా ప్లాట్లకు రక్షణ కల్పించాలని కోరారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. సమాచారం తెలుసుకున్న టౌన్ ఎస్సై బీ విజయకుమార్ చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మార్చురీకి తరలించి భద్రపరిచారు. బంధువులు ఎవరైనా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

మరిపెడ, జూన్ 12 : మున్సిపాలిటీ పరిధిలో వీరబోయిన మురళికి చెందిన పాడి గేదె విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. విద్యుత్ వైర్లు ఇటీవల గాలికి తెగిపడగా గురువారం మేతకు వెళ్లి వాటికి తగిలి చనిపోయింది. దాని విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని మురళి కోరాడు.

## పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాంభించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బలాష్ఠి రమేశ్, విష్ణువర్ధన్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని, వెంటనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని కోరారు.

## నాణ్యమైన విత్తనాలు, రుణాలు అందించాలి

కొత్తగూడ, జూన్ 12: రైతులకు నాణ్యమైన విత్తనాలు సరిపడ అందించాలని, కొత్తగా రుణాలు అందించాలని ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షుడు పూణెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. రుణమాఫీ వంద శాతం పూర్తి చేయలేదని, లక్షలాది మందికి రైతుభరోసా అందించడం లేదన్నారు. రైతులకు పంట రుణాలను బ్యాంకుల నుంచి ఇప్పించడంలో ప్రభుత్వాలకు, అధికారులకు చిత్తశుద్ధి కరువైందన్నారు. ఈగ భిక్షం, సిద్దరబోయిన పాపయ్య, కంగాల పాపయ్య, ముద్రబోయిన కొమ్మాలు, కోసం రంగయ్య పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## 'ఉక్కు పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి శూన్యం'

బయ్యారం, జూన్ 12 : బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి శూన్యమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బీ విజయసారథి అన్నారు. సీపీఐ మండల 3వ మహాసభ సంతులాల్ పోడు తండాలో రాజు, కాంతి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విభజన హామీలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగరెడ్డి మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు నాదెండ్ల పద్మ, మందనపు రాజు, గుగులోత్ రవినందా, నీలావతి, మౌనిక తోకల వీరన్న, గంగయ్య పాల్గొన్నారు.